అవాంతరం

తండ్రి దగ్గరనుంచి వచ్చిన లేఖను భయపడుతూ విప్పేడు జానకీప్రియమూర్తి. మనస్సులో చదువుకోడం ప్రారంభించేడు.

"అబ్బాయీ!

నీవు నీ పెండ్లివిషయమై వ్రాసిన ప్రత్యుత్తరాన్ని చదువుకొన్నాము. నేనుగాని, మీ అమ్మగాని, మరెవ్వరుగాని నీ లేఖలో హర్షించతగ్గ విషయమొక్కటీ కనబడలేదు. మేము కులగోత్రాదులు సవిస్తరంగా పరిశీలించి ఏ కన్యనో పెళ్లిచేయవలసుండగా, నీవు నీ ఇష్టం వచ్చినట్లుగా చేసుకొంటాననడం సబబుకాదు!"...

అంతమట్టుకు చదివి ఆగి జానకీప్రియమూర్తి మొదటి అంశాన్ని ఖండించదలుచుకొన్నాడు "నేను కళ్ళు మూసుకొని ప్రేమించలేదే! భగవంతుడిచ్చిన వివేకాన్ని మూలపెట్టి నేను వ్యవహరించడం లేదే! పూర్వపు కట్టుబాట్లలో మేలైన వాటిని మెచ్చుకొని, ఇటీవల బయలుదేరిన అనాచారాలను అంతమొందించడమే నా పని!' అనుకొన్నాడు. లేఖలోని విషయాలు చూడడానికి మనస్సు తొందరపడగా అతను 'ఇంకా ఏమేమి వింతలున్నాయో ఒకసారి చూద్దాం!' అనుకొన్నాడు.

జానకీప్రియమూర్తి విశాఖపట్టణం ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎం. బి. (వైద్యవృత్తి) ఆఖరు సంవత్సరం చదువుతున్నాడు. ఆ సంవత్సరం పరీక్షలో నెగ్గడంతోనే సంపూర్ణ వైద్యుడవుతాడు. అతని వయస్సు ఇరవైయేడు.

అతను మళ్లీ చదవడం మొదలుపెట్టేడు. "నీవు కులగోత్రాలను చూడకుండా పెళ్ళి చేసుకొంటున్నావనే నేను ఖండితంగా చెప్పతున్నాను. ఎందుచేతంటే మన బ్రాహ్మణ్యంలో వైదికులలో వెలనాటివాళ్లమై ఉండగా నీవు బ్రాహ్మణ్యంలోనే మరొక శాఖయైన ద్రావిళ్ల పిల్లను చేసుకోడం ఎంతమాత్రము తగదు! శాఖలకీ శాఖలకీ మధ్య వైవాహికాది పొత్తులు లేవన్న సంగతి నేను నీకు వివరించనక్కరలేదు కదా!"

జానకీప్రియమూర్తికి రవరవ మండిపోయింది. కూర్చున్నవాడల్లా లేచి నిల్చున్నాడు. "వేదాలలో బ్రాహ్మణ్యమన్నమాటే ఉందికాని మీ శాఖలు, అంతశ్శాఖలు, ఉపశాఖలు, చిగుళ్లు ఎక్కడున్నాయి. ఇన్ని శాఖోపశాఖలయిపోయి చెట్టుకో పిట్టయిపోతున్నారు. ఈ పిట్టలన్నిటిని ఒక్కచోట చేర్చి పొత్తు కల్పించాలంటే ఈ శాఖలన్నిటిని ఛేదించి పారేసి, మూలాన్ని మాత్రమే నిలబెట్టాలి. దానికోసమే నేను కత్తికట్టి యుద్ధం చెయ్యతలపెట్టేను" అనుకొన్నాడు వైద్యపుబిడ్డ.

అతను ఉత్తరం తీసేడు. "నాయనా? నీవు ఒక్కవిషయం ఆలోచించాలి! చదువుకొన్న పిల్లతో కాపరం సరిగా నెరవేరడం లేదు. ఇదివరలో మనకు అనుభవమే! ఎంతమందిని చూడడంలేదు మనం, తగాదాలు పెట్టుకొని విడిపోయినవారిని!

శ్రీ టేకుమళ్ళ కామేశ్వరరావు

కాబట్టి నీవు చెప్పే పిల్లసంగతికూడ ముందుముందు అంతే అవుతుంది. అక్షరాలా అంతే!"

అక్కడికి ఆపుచేసి వైద్యవిద్యార్థి దానినిగురించి తలపోసేడు. "ఈ అంశంలో కొంత సబబు లేకపోలేదు. దీనికి నిదర్శనాలు మా కుటుంబంలోను, స్నేహితుల కుటుంబాలలోను కూడ ఉన్నమాట నిజమే! కాని దీనిలో ఎప్పటికీ తేలని ఒక అంశమేమిటంటే - సంబంధాలు విడిపోడానికి తల్లిదండ్రు లెంతవరకు కారణమనేది. వాళ్ళు యువతీ యువకులు చెప్పినట్లల్లా చేయక, మీ ఖర్మమెట్లాగుంటే అట్లాగుంటుంది ఒక్కచోట పడి చావండ్రా అని ఊరుకొంటే కొంతవరకు ఒప్పైపోతుంది. కాబట్టి ఆ అంశాన్ని నేను సంపూర్ణంగా ఆమోదించను. ఇంతకీ మా 'తరళాక్షి' అటువంటిది కానే కాదని నేను బల్లగుద్ది చెప్తాను. కావలిస్తే కాగితం మీద రానిస్తాను...ఈ లేఖలో ఇంకా ఏమేమి చిత్రాలున్నాయో చూద్దాం" అనుకొంటూ అతను మళ్ళీ చదవడం మొదలుపెట్టేడు—

"నీకు వేలకి వేలు కట్నాలిస్తామంటున్నారు కొందరు. కలెక్టర్లదగ్గరనుంచి, జడ్జీలదగ్గరనుంచి పిల్లల నిస్తామంటూ తొందరచేస్తున్నారు. కట్నరూపంగా వచ్చే డబ్బుకి మితంలేదు. కాబట్టి వచ్చే డబ్బును పోగొట్టుకో కూడదు. యువకుని విలువకు కట్నమే నిదర్శనం!" అని చదువుకొని జానకీప్రియమూర్తి పకాలున నవ్వుకొన్నాడు. "నన్ను మా అమ్మ నాన్న అమ్మెయ్యాలని చూస్తున్నారు. నేను కాచుకోవాలి! కట్నాలిచ్చుకొని ఎంతమంది కొంపలను గుండం చేసుకొన్నారో మా నాన్న ఆలోచించడంలేదు. సంఘంలో ప్రబలిన ఇదొక ఘోర దురాచారం! దీనితో నేను అతి ఘోరంగా యుద్ధం చెయ్యకమానను. కట్నం పేరు చెప్తే సిగ్గు సిగ్గు! అటువంటి పాపపు ధనం పుచ్చుకొని నేను గౌరవం పోగొట్టుకోను! దుష్టమార్గాన్ని ధనం సంపాదించేనన్న పేరు నాకు ససేమిరా వద్దు! మున్నాటికీ వద్దు!" అని తీవ్రంగా తలపోసేడు. మిగతసంగతుల కోసం అతను ఉత్తరం తీసి ఈలాగు చదివేడు.

"అబ్బాయీ! ప్రేమ వివాహాలు పటక్కన పేలిపోడం మనం కళ్ళార చూస్తూనే ఉన్నాం. ఇదిగో పుస్తిఅంటే, ఇదిగో విడాకులంటూ వినబడుతూంది. అటువంటి సందర్భంలో నీవు చెప్పతూన్న దానికి కూడ పట్టే దుర్గతిని మనం ముందే ఊహించుకోవచ్చు. కాబట్టి నీవు దాని జోలికి పోకు!" అని చదువుతూండగా అతని బుజాలమీద మెత్తగా చేతులు

రవి సోపు

మీ ముఖ వర్చస్సును కాపాడి విలాసమును పెంపొందించును.

సోల్ ఏజంట్లు:

ది న్యూ స్టార్ & కో

తండియార్పేట : మద్రాసు-21

★ అవాంతరం ★

తాకేయి. కంగారు పడి వెనక్కి తిరిగి చూసేడు.

ప్రేమ రూపిణియైన తరళాక్షి అతని కంగారును చూసి ఒకటే నవ్వింది!

"ఏమింతగా నవ్వుతున్నావు?" అన్నాడు మూర్తి నొచ్చుకున్న వాడిలాగు.

"నేను ఇక్కడికి వచ్చి ఎంత సేపయింది?"

"ఎంతసేపయిందంటావు?" అన్నాడు.

"అయిదు నిమిషాలు పైనయింది!"

ఆమె తనచేతిలోని లేఖను చూసిందేమో అని అతనికి అనుమానం కలిగింది.

"ఏమిటది, అంత దీక్షగా చదువుతున్నావు! నన్ను కూడ చూడనియ్యి!" అంది తరళాక్షి.

"ఏమీ లేదులే!"

"అలాగు కాదు!"

"రహస్యమా?" అంది.

"కాదులే!"

"మాకు చెప్పకూడని రహస్యమా ఏమిటే?" అంది ప్రియురాలు. అతనికి గొంతుకలో పచ్చి వెలగకాయ చిక్కుపడ్డట్లయింది. ఏం చెప్పితే ఏమి నష్టమో అని ఊరుకొన్నాడు.

కొంతలో అతని చేతిలోంచి లాగుకొంది తరళాక్షి.

అతనికి ఏమనాలో తోచలేదు. మళ్లీ లాగుకొంటే ఆమెకు కోపం వస్తుందేమో అనుకొంటూ ఊరుకొన్నాడు.

ఆమె ఉత్తరమును పూర్తిగా చదివేసి "మీ నాయన కడు పూర్వకాలపు మనిషి. చాదస్తుడు. చాలా అనుమానపు మనిషి. ఇంకా ఎన్ని అనాలో అన్నీ అనవచ్చు" అంది ప్రేమికురాలు.

అన్నిటికీ ఒప్పుకొన్న వాడిలాగే జానకీ ప్రియమూర్తి ఊరుకొన్నాడు.

"అన్నీ మాటలేమిగాని దానిలో అఖరి వాక్యాలే నా మనస్సుకు శూలంలాగు

సా[illegible]ంహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహము, నిర్వీర్యము, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

[illegible] సీసా రు. 3-4-0 పోస్టేజి 15 అ. వి. పి. పి. ఖర్చులు. "ఆయుర్వేదసమాజం" [illegible] జిల్లా.

గుచ్చుకుంటున్నాయి. మీనాయన చదువుకొన్నవాళ్లకంటె కూడ ప్రేమించి పెళ్లాడే వాళ్లని గురించి చాల హీనంగా రాశాడు" అంది తరళాక్షి.

"ఉన్న సంగతి చెప్పేడు. అటువంటివి బోలెడన్ని చూస్తున్నాం. అవన్నీ సబ్బు బుడగలలాగు పేలిపోతున్నాయి."

"వారిది ప్రేమవివాహం కాదు. తుచ్ఛమైన ఐహిక ప్రేమ. పెద్దమనిషి వేషం వేసుకొన్న దొంగలెట్లాగో వాళ్లూ అట్లాగే!"

"మనది ఆ మోస్తరుగా ఉండకుండా ఉంటే నాకదిచాలు?" అన్నాడు ప్రేమికుడు.

"మనది సంపూర్ణప్రేమ" అంటూ ఆమె బుజంమీద చేతులు వేసింది.

"అందుచేతనే నేను సందేహించడం లేదు."

"మీ నాన్నకి జవాబు రాయాలి కాబోలు?"

"ఘాటుగా రాస్తాను!"

"ఆయన పేరుచెప్పితే నాకు ఒళ్లు మండిపోతూంది అబ్బా!" అంది తరళాక్షి.

ఇద్దరూ కొంతసేపు ఊరుకొన్నారు.

"అన్నట్టు రేపు నీకు ఏవార్డులో పరిశీలనకు వేసేరు" అని ప్రశ్నించేడు జానకీ ప్రియమూర్తి.

"మన ఇద్దరికీ ఒక తుఖిటీలోనే పడింది!"

"అట్లాగా! బలే!" అని అతను పొంగిపోయేడు.

"మళ్ళీ రేపు ఆసుపత్రిలో కలుసుకొందాం!" అంది తరళాక్షి.

హస్తచాలనం తర్వాత ఆమె తన బసకి వెళ్లింది.

మనాటిపొద్దున్న ఆప్రేమజంట కింగ్ జార్జి హాస్పిటలులో కలుసుకొన్నారు. జానకీప్రియమూర్తి సూటు, హేటు, బూటు, మెడలో స్టెతస్కోపు ప్రేలాడుతూ తయారయేడు. తరళాక్షి వాలుజడ, పల్చని తెల్లని చీర, పువ్వుల పట్టురవిక తొడిగి చేతిలో స్టెతస్కోపు పట్టుకొంది. అధ్యాపకుడి వెంట గుంపుగా విద్యార్థులు బయలుదేరేరు. ప్రతిమంచందగ్గిర ఆగి, రోగిని పరీక్షచేస్తున్నారు. అతని తలదగ్గిర కాళ్లవైపు ఉన్న బోర్డులు చూస్తున్నారు. అధ్యాపకుడు చెప్పిన వాటిని వింటున్నారు. శ్రద్ధగా నోట్సు రాసుకుంటున్నారు. ఆ జంటయొక్క ప్రేమకలాపాలెరిగిన విద్యార్థులు జానకీ ప్రియమూర్తిని, విద్యార్థి

నులు తరళాక్షిని చాటుగా గేలిచేస్తున్నారు. పన్నెండు గంటలవరకు ఆసుపత్రిలోకి తిరిగి, కొందరు హాస్టలుకి కొందరు ఇళ్ళకే వెళ్లిపోయారు.

ఒకరోజు సాయంత్రం ముందే ఏర్పాటు చేసుకొని, తరళాక్షి జానకీ ప్రియమూర్తులు సముద్రతీరానికి షికారుకి వెళ్లేరు. ఏవో ఖులాసా కబుర్లు చెప్పుకున్న తర్వాత జానకీ ప్రియమూర్తి "మానవ జీవితం కొన్ని ఆదర్శాలను అనుసరించడానికే!" అన్నాడు.

"ఆమాట నిజమే!" అంది ప్రియురాలు.

"చదువు అయిపోయిన తర్వాత ఏదో ఒక పల్లెటూరికి వెళ్ళి అక్కడ ప్రాక్టీసు పెడతాను".

"ఛఛ అదేమిటది!" అంది ఆశ్చర్యంతో,

"అదేమిటంటే, నీ ఉద్దేశమేమిటే?"

"ఇంత చదువు చదువుకొని అదా చెయ్యడం!" అంది.

"పట్నంలో వైద్యం చెయ్యడానికి బోలెడు మంది డాక్టర్లు ఉన్నారు. పాపం పల్లెటూళ్ళలో వైద్యసౌకర్యం బొత్తిగా తక్కువ!"

"వాళ్ళ కర్మ వాళ్లది ఎవరేమిచేస్తారు!" అంది.

"మనం అక్కడికి పోయి ప్రాక్టీసు చేస్తే వాళ్ళకి సాయపడ్డవాళ్ళ మవుతాం" అన్నాడు.

"అనంతా నిజమే! కాని ఆ దిక్కుమాలిన పల్లెటూళ్లలో ఎవరుండగలరు అబ్బా! అఖరికి ఒక్క రోడ్డేనా ఉండదు"

"అనేక అసౌకర్యాల పాలయిన గ్రామీణులకు మనం కొంచెం ఉపకారం చేసినా అది సాంఘిక సేవే!"

"అది సరేగాని ఇంత చదువు చదువుకొని అనాగరికపు పల్లెటూళ్ళలో అవస్థలు పడడమా దేవుడు మన నుదుట రాసిపడేశాడు."

"నాగరిక మంటే సాంఘికసేవ కాదనా నీ ఉద్దేశం!"

"మనం పట్నంలో ఉండిమట్టుకు ఇక్కడికి వచ్చే గ్రామస్థులకు వైద్య సేవ చెయ్యరాదూ!"

"పట్నంలో నువ్వే చెయ్యాలన్నమాటేమిటి! ఒబ్బు సొరేక్షే చేసేవాళ్లు బోలెడు మందున్నారు."

"అది సరేకాని ఆ దిక్కుమాలిన పల్లెటూళ్ళలో అసలు ఎలాగ పెటగలం! ఒక ఎలెక్ట్రిసిటీయా, సినిమాలా, క్లబ్బులా, మోటారుకార్లా, సభలా, కాఫీహోటళ్లా, టీపార్టీలా, ఫొటోలా, విందులా—"

"ఆను, ఆను"

"నేను చెప్పేది పూర్తికానియ్యి!"

"అది ఇంతటిలో అవదు! నువ్వు చెప్పిన దానిని బట్టి మిగతాదానినికూడ ఊహించు

కొని సమాధాన మిస్తాను.

అన్నీ ఉన్నచోట మన ప్రతాపం చూపించ నవసరంలేదు. లేనిచోటే మన సేవ అవసరం. మనం కూడా అవస్థలు పడుతూ లేనివాళ్లకి చేసిన సేవే సేవ. 'అజ్ఞాన నారాయణుడి, దరిద్ర నారాయణుడి సేవే ఉత్తమ సేవ! మానవ సేవే మాధవ సేవ!"

"ఏమో! నావల్ల కాదబ్బా!"

"నీకు కుదరకపోవచ్చు కాని నాకు తప్పదు. నా ఆదర్శమే అది. మన దేశ పురోభివృద్ధికి అట్టి సేవ అత్యావసరం!" అని జానకీప్రియమూర్తి నిర్మోహమాటంగా అన్నాడు.

ఆశ్చర్యపోతూ కూర్చుంది తరళాక్షి. ★

సౌందర్యమునకు ఆధారము మీ చర్మము

మీ ముఖ సౌందర్యమును కాపాడుకొనండి

ఎండ మరియు దుమ్ము, వేడిమి మరియు చలి, తేమ మరియు పొడిదనము . . . ఇవి మీ చర్మమునకు శత్రువులు. హిమాలయా బుకే స్నోతో మీ ముఖ సౌందర్యమును కాపాడుకొనండి. ఇది విపరీత శీతోష్ణ స్థితులను ఎదుర్కొనుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. పౌడరును రాసుకొనుటకు ముందర వాడుటకు ఇది దివ్యమైనది. మరియు అది మీ చర్మమునకు క్రొత్తదనమును మరియు ప్రకాశత్వమును తెచ్చును. మరియు దాని సువాసనను మీరు మెచ్చుకొంటారు.



హిమాలయా బుకే స్నో

మరియొక దివ్యమైన ఇరాస్మిక్ సరకు

HBS. 10-X52 TL

ఇరాస్మిక్ కంపెని లిమిటెడ్, లండన్, ఇగ్లండ్‌వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది